క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

18-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 208

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





3లో

ఆ ఇద్దరికీ అగ్నిపరీక్ష!

ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణలు సతమతం

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందే

లేకుంటే పొలిటికల్ కెరీర్ క్లోజ్

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వైసీపీ ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. పెద్ద ఎత్తున అభ్యర్థులను ప్రకటిస్తోంది.

- మిగతా 2వ పేజీలో



300కు పైగా మండలాల్లో కరువు

11.18 లక్షల ఎకరాల పంటలపై ప్రభావం

గణనీయంగా తగ్గుముఖం పడుతున్న భూగర్భ జలాలు

డిసెంబరు వరకు మాత్రమే సింగూరు జలాలు

మోగుతున్న ప్రమాద ఘంటికలు

తెలంగాణలో తీవ్ర కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. తీవ్ర దుర్భిక్షం వెంటాడుతోంది. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం కొనసాగుతోంది. భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి సైతం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: లోటు వర్షపాతం కారణంగా 11.18 లక్షల ఎకరాల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వివిధ శాఖల పరిధిలోని పరిస్థితులపై నివేదికలు తెప్పించుకొని ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుపై



దక్షిణాదిన నీరుగారిన 'కాక్రోచ్'!

ఉత్తరాదితో పోల్చుకుంటే తేలిపోయిన ఉద్యమం

ఆసక్తి చూపని మీడియా

పట్టించుకోని యువత, సామాన్య జనాలు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్

దేశవ్యాప్తంగా జనతా కాక్రోచ్ ఉద్యమాలు జోరుగా సాగుతున్నాయి. డిజిటల్ మీడియా వేదికగా ఏకమవుతున్న యువత ఉద్యమం వైపు అడుగులు వేస్తున్నాయి. అయితే ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం జనతా కాక్రోచ్ ఉద్యమానికి ఆశించిన స్థాయిలో ఆదరణ దక్కడం లేదు. ఇక్కడ యువత పెద్దగా ఆ ఉద్యమం వైపు మొగ్గు చూపడం లేదు.

- మిగతా 2వ పేజీలో



అమరావతికి గుడ్ న్యూస్!

మరో రూ.15 వేల కోట్ల అదనపు సాయం

ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ గ్రీన్ సిగ్నల్

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: అమరావతి రాజధాని కి మరో గుడ్ న్యూస్. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్

మిగతా 2లో



ఓటర్ల జాబితా వివాదం వెనుక కుట్ర ఉందా?

బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు

సర్ నిరసనలను ప్రధాని మోదీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలతో ముడిపెట్టిన ఎంపీ

భారత్--బంగ్లాదేశ్ సరిహద్దు ఎన్క్లేవ్ల సమస్యపై కీలక వ్యాఖ్యలు

అక్రమ వలసలు, ఓటు బ్యాంకు రాజకీయాలపై ప్రతిపక్షాలపై విమర్శలు

సోషల్ మీడియా ఫాలోవర్ల పెరుగుదలపైనా అనుమానాలు వ్యక్తం చేసిన విశ్వేశ్వర్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థ, ఓటర్ల గుర్తింపు అంశాలపై చర్చ జరుగుతున్న వేళ.. ఢిల్లీలో ఓటర్ల

గ్రేటర్ ఎవరిది?





రాష్ట్రంలోనే అతిపెద్ద పట్టణ స్థానిక సంస్థ జీవీఎంసీ

120 డివిజన్లతో పది నియోజకవర్గాల పరిధిలో

క్యాబినెట్ హోదాతో కూడిన మేయర్ పదవి

ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన టిడిపి

2లో

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..

చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం: హరీశ్‌రావు

తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ

దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ

గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి పొన్నం హామీ

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి

సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి



81 మందితో మోడీ టీం!

దసరాకు ముందే కేంద్ర క్యాబినెట్ విస్తరణ

తెలుగు రాష్ట్రాల్లో కొత్త వారికి ఛాన్స్

ప్రధాని నరేంద్ర మోడీ తన క్యాబినెట్ను పునర్వ్యవస్థీకరిస్తారా? దీపావళికి ముందే శ్రీకారం చుడతారా? మిత్రపక్షాలకు పెద్దపీట వేస్తారా? వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇస్తారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: దేశవ్యాప్తంగా జనతా కాక్రోచ్ ఉద్యమాలు, నియోజ కవర్గాల పునర్విభజన అంశం వంటివి పరిగణలోకి తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడతారన్న ప్రచారం నడుస్తోంది. జంబో క్యాబినెట్ ను ప్రకటిస్తారని టాక్ ఉంది. ఢిల్లీ పొలిటికల్ వర్గాల్లో కూడా ఇదే ప్రచారం నడుస్తోంది.

2లో



తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి–కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గతంలో గోదావరి–బనకచర్ల, గోదావరి–నల్లమలసాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, ఇప్పుడు గోదావరి–కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ నేతలు ఇలాంటి ప్రతిపాదనలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఏపీ పాలకులు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

ఓటర్ల జాబితా వివాదం వెనుక కుట్ర ఉందా?

(మొదటి పేజీ తరువాయి)

జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపై తెలంగాణ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. ఈ నిరసనల వెనుక ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే ప్రయత్నాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విపక్షాలు, కొన్ని విదేశీ శక్తులు కలిసి అధికార మార్పు కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు.

సరిహద్దు సమస్యతో ప్రస్తుత వివాదానికి లింక్

భారత్--బంగ్లాదేశ్ మధ్య గతంలో నెలకొన్న ఎన్‌క్లేవ్‌ల సమస్యను ప్రస్తావిస్తూ విశ్వేశ్వర్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. 2015కు ముందు ఇరు దేశాల సరిహద్దుల్లో ఒక దేశానికి చెందిన భూభాగాలు మరో దేశం పరిధిలో ఉండేవని వివరించారు. బంగ్లాదేశ్‌లో భారత్‌కు చెందిన 111 ఎన్‌క్లేవ్‌లు, భారత భూభాగంలో బంగ్లాదేశ్‌కు చెందిన 51 ఎన్‌క్లేవ్‌లు ఉండేవని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో నివసించిన ప్రజలు పౌరసత్వ గుర్తింపు, ప్రభుత్వ సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. 2015లో మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న భూ సరిహద్దు ఒప్పందంతో ఈ సమస్యకు పరిష్కారం లభించిందని ఆయన చెప్పారు. సరిహద్దుల్లో గతంలో ఉన్న పరిస్థితులు అక్రమ వలసలకు అవకాశం కల్పించాయని అభిప్రాయపడ్డారు.

ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు

అక్రమ వలసల అంశాన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నాయని విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, అసోంలో కాంగ్రెస్ ఈ పరిణామాలను ప్రోత్సహించాయని విమర్శించారు. వలసల ప్రభావం హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, బీహార్, ఒడిశా ప్రాంతాలకూ విస్తరించిందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సవరించే ప్రక్రియ చేపడుతుండగా, దానిని వ్యతిరేకిస్తున్న రాజకీయ శక్తుల వెనుక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. అయితే, ఈ అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అభిప్రాయాలేనని గమనించాలి.

మోదీని ఓడించడమే విపక్షాల లక్ష్యమా?

విపక్ష పార్టీలకు పలు విధానపరమైన అంశాలపై ఏకాభిప్రాయం లేదని, ప్రధాని మోదీని ఓడించడమే వాటిని ఒకచోట చేర్చే ఉమ్మడి లక్ష్యమని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. నీట్, యూపీఐ, ఎన్నికల సంఘం వంటి అంశాల్లో విపక్షాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఓ నాయకుడి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక్కసారిగా లక్షల సంఖ్యలో ఫాలోవర్లు పెరగడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆ పెరుగుదల సహజంగా జరగలేదని, డబ్బు ఖర్చు చేసి నకిలీ ఫాలోవర్లను పెంచి ఉండవచ్చని ఆరోపించారు.

ఆర్థిక రంగాలపైనా ఒత్తిడి ఉందని వ్యాఖ్యలు

దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్వేశ్వర్ రెడ్డి మరో ఆరోపణ చేశారు. కరెన్సీ, చమురు వాణిజ్యం, ఐటీ, ఫార్మా రంగాలపై ఒత్తిడి తీసుకొచ్చే చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని మోదీ నాయకత్వం దేశానికి కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా సవరణ, అక్రమ వలసలు, ప్రతిపక్షాల రాజకీయ వ్యూహాలు, సోషల్ మీడియా ప్రచారం వంటి అంశాలను ఒకదానితో మరొకటి ముడిపెడుతూ ఎంపీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ చర్చకు కేంద్రంగా నిలిచాయి.

గ్రేటర్ ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల్లో అతిపెద్దది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్. దాదాపు 18,50,000 ఓట్లు ఇక్కడ ఉన్నాయి. దాదాపు పది నియోజకవర్గాల వరకు ఈ జీవీఎంసీ పరిధి విస్తరించి ఉంది. 120 డివిజన్లతో రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ గ్రేటర్ విశాఖ. అయితే గత రెండు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ ఇక్కడ గెలవలేదు. అందుకే ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పొత్తులో భాగంగా బిజెపితో పాటు జనసేన సైతం గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని ఆశించాయి. కానీ అనూహ్యంగా తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. ఆ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు ముక్కు ముత్యాల నాయుడు కుమార్ డాక్టర్ శ్రావణి పేరును ఖరారు చేశారు. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాత్మకంగా మారనుంది.

వైసీపీలో అయోమయం..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మల్లగుల్లాలు పడుతోంది. బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని భావిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పై జగన్మోహన్ రెడ్డి ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఆమె అయితే గట్టి పోటీ ఇవ్వగలరు అని భావిస్తున్నట్లు సమాచారం. అయితే మేయర్ గా పోటీ చేసేందుకు కళ్యాణి వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అధినేత మరింత ఒత్తిడి పెంచితే మాత్రం ఆమె పోటీ చేయడం ఖాయం. అయితే నగరంలో కూటమి ఏకపక్షంగా ఉంది. దాదాపు అన్ని డివిజన్లలో బలంగా ఉంది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి షాక్ తప్పేలా లేదు.

చాలా పెద్ద పరిధి..

దాదాపు నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో సైతం జీవీఎంసీ విస్తరించి ఉంది. విశాఖ తూర్పు, విశాఖ పశ్చిమ, విశాఖ దక్షిణ, విశాఖ ఉత్తర నియోజకవర్గాలతో పాటు గాజువాక, పెందుర్తి, అనకాపల్లి, భీమిలి నియోజకవర్గాల పరిధిలో 120 డివిజన్లతో ఉంది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకపక్షంగా అన్ని స్థానాల్లో కూడా కూటమి విజయం సాధించింది. మూడు పార్టీల మధ్య చక్కటి సమన్వయం ఉంది. ఆపై మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత ముక్కు ముత్యాల నాయుడు కుమార్తె బరిలో దిగుతున్నారు. ఇది ఎంతగానో కలిసి వచ్చే అంశం. చూడాలి చివరకు ఫలితం ఎలా ఉండబోతుందో.

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు. వారి పెండింగ్ బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

81 మందితోమోడీ టీం!

గత కొంతకాలంగా చర్చ..

గత కొంతకాలంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పై అనేక రకాల చర్చ నడుస్తూనే వస్తోంది. విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అదిగో విస్తరణ.. ఇదిగో విస్తరణ అంటూ చాలా రకాలుగా టాక్ నడిచింది. కానీ రకరకాల కారణాలతో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వాయిదా పడింది. తాజాగా తమిళనాడుకు చెందిన మురుగన్ రాజీనామాతో మరోసారి ప్రచారం మొదలైంది. దీపావళి కంటే ముందే మంత్రివర్గ విస్తరణ చేపడతారన్న టాక్ ప్రారంభం అయింది. అక్టోబర్ 20 తరువాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఇప్పుడు కొత్త చర్చ నడుస్తోంది. దీంతో ఆశావహులలో సందడి మొదలైంది.

అదనంగా 11 మంత్రి పదవులు..

ప్రస్తుతం మంత్రివర్గంలో 70 మంది మాత్రమే ఉన్నారు. కానీ లోక్‌సభ సభ్యుల్లో 15% వరకు మంత్రులను ఎంపిక చేసుకోవచ్చు. ఈ లెక్కన మరో పదకొండు మందికి కొత్తగా ఛాన్స్ ఇవ్వచ్చు.. అయితే



ఇప్పుడు ఉన్న పార్టీలకు అదనంగా కొన్ని పార్టీలు ఎన్డీఏలో చేరాయి. వాటికి సైతం మంత్రివర్గంలో భాగస్వామ్యం కల్పించాలి. వివిధ ప్రాంతీయ పార్టీలతో విభేదించిన ఎంపీలు శిబిరాలుగా ఏర్పడి ఎన్డీఏలో చేరారు. బెంగాల్లో మమతా బెనర్జీని వ్యతిరేకించిన ఎంపీలంతా ఎన్డీఏ గూటికి వచ్చారు. వారిలో కొందరికి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంది. అందుకే మోదీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ భారీగా చేపడుతారన్న టాక్ నడుస్తోంది.

తెలుగు రాష్ట్రాలకు పెరగనున్న ప్రాతినిధ్యం..

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కేంద్ర మంత్రివర్గంలో ఐదుగురు ఉన్నారు. వాటిలో తెలంగాణలో ఇద్దరు బిజెపి ఎంపీలకు కేంద్రమంత్రివర్గంలో చోటు దక్కింది. ప్రస్తుతం కిషన్ రెడ్డి తో పాటు బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉన్నారు. ఈసారి మరో మూడు మంత్రి పదవులు అదనంగా ఇస్తారని తెలుస్తోంది. ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, నగేష్ వంటి వారు పదవులు ఆశిస్తున్నారు. అలాగే ఏపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో మరింత మైత్రి పెంచుకునేందుకు మరో కేంద్రమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉంది. అలాగే జనసేనకు ఇప్పటివరకు కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఆ పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీకి ఈసారి అవకాశం ఇస్తారని కూడా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

దక్షిణాదిన నీరుగారిన 'కాక్రోచ్'!

దానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి.. రాజకీయపరమైన, ఆర్థికపరమైన అంశాలు ఒక ప్రభావితం చేస్తున్నాయి. ఇక్కడ యువత ఖాళీగా ఉండకపోవడం కూడా ఒక కారణం. అందుకే జనతా కాక్రోచ్ లాంటి ఉద్యమాల వైపు అస్సలు వారు వెళ్లడం లేదు.

అక్కడ సక్సెస్..

సోషల్ మీడియా వేదికగా ఆన్లైన్ ద్వారా పుట్టిందే జనతా కాక్రోచ్ ఉద్యమం. ఉత్తరాది రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితులు, రాజకీయ అంశాలు విపరీతంగా ప్రభావం చూపాయి. పైగా నేషనల్ మీడియా ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది. అందుకే ఈ ఉద్యమం అక్కడ పతాక స్థాయికి చేరింది. యువత పెద్ద ఎత్తున అటువైపు మళ్లారు. చివరకు విద్యాధికులు సైతం అటువైపు మళ్లడం విశేషం. కానీ ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాదిన ఆ పరిస్థితి లేదు. ఇక్కడ మీడియా కూడా పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. అందుకే దక్షిణాది రాష్ట్రాల్లో జనతా కాక్రోచ్ ఉద్యమం తేలిపోయింది.

ఆశించిన స్పందన లేదు..

దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవల జనతా కాక్రోచ్ ఉద్యమానికి సంబంధించిన సమావేశాలు, కార్యక్రమాలు జరిగాయి. కానీ యువత నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో ఈ ఉద్యమం తేలిపోయింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో జరిగిన ఉద్యమాలకు



మీడియా ప్రాధాన్యం కూడా లేకపోయింది. అక్కడక్కడ స్థానిక మీడియా ప్రాధాన్యం ఇచ్చినా.. యువతతో పాటు ప్రజలు పట్టించుకోకపోవడంతో.. ఆ ప్రచారం కూడా పూర్తిగా తగ్గిపోయింది. అసలు ఈ ఉద్యమాన్ని పట్టించుకునే వారు లేకపోవడం నిజంగా కాక్రోచ్ కు లోటు.

ఉద్యమాలకు దూరం..

ముఖ్యంగా దక్షిణాది యువత ఉద్యమాలకు దూరంగా ఉంటారు. ఉద్యోగ, ఉపాధి మార్గాలపై ఎక్కువగా దృష్టి సారిస్తారు. ఐటీ పరంగా బాగా అభివృద్ధి చెందింది దక్షిణ భారతదేశం. చెన్నై తో పాటు బెంగళూరు, హైదరాబాదు నగరాలు ఐటీ పరంగా ఎనలేని వృద్ధి సాధించాయి. విపరీతమైన ఉద్యోగాల కల్పన జరిగింది. నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో యువత ఖాళీగా ఉండడం లేదు. ఇంటర్, డిగ్రీ తర్వాత కూడా ఉపాధి బాట ఎక్కువగా పడుతున్నారు. ఆపై రాజకీయ సంక్షేమం ఎక్కువ. అందుకే ఉద్యమాల జోలికి యువత వెళ్లరు. ఆ ప్రభావం జనతా కాక్రోచ్ ఉద్యమంపై గణనీయంగా పడింది.

దాండియా సంబరాల్లో అపశృతి: విద్యార్థిని దుర్మరణం.. ఐదుగురి పరిస్థితి విషమం

హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ ప్రాంతంలో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాలేజీలో నిర్వహిస్తున్న 'సంగమం-2026' టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన దాండియా వేడుకల్లో విషాదం నిండింది. వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ ఇనుప విద్యుత్ దీపాల స్టాండ్ ఒక్కసారిగా విద్యార్థులపై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో వనపర్తి జిల్లాకు చెందిన బీటెక్ విద్యార్థిని సోనీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమెతో పాటు మరో 25 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో మృతురాలి సోదరితో సహా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితులను ఎల్‌బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి, అలాగే అదభట్లలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీ ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. స్టాండ్ కూలిన సమయంలో మంటలు కూడా చెలరేగడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

అమరావతికి గుడ్ న్యూస్!

అదనంగా 15 వేల కోట్ల రూపాయలు అందించేందుకు సానుకూలత వ్యక్తం చేశాయి. ఇటీవల ఆ రెండు బ్యాంకుల ప్రపంచ ప్రతినిధులు అమరావతిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుండడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో సిఆర్డిఏ అధికారులు మరో 15 వేల కోట్ల అదనపు రుణం గురించి ప్రస్తావించారు. దీనిపై సానుకూలంగా వారు స్పందించడంతో.. అదనపు నిధులు విడుదలవుతాయన్న ఆశాభావం వ్యక్తం అవుతుంది.

శరవేగంగా పనులు..: ప్రస్తుతం అమరావతిలో 52 వేల కోట్ల రూపాయలతో 102 ప్రాధాన్యత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కీలక నిర్మాణ పనులు ఊపొందుకుంటున్నాయి. 2028 నాటికి తొలిదశ అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరువ అవుతోంది ఏపీ ప్రభుత్వం. వేలాదిమంది కార్మికులు, ఇంజనీరింగ్ నిపుణులతో పనులు జరుగుతున్నాయి. భారీ యంత్రాలతో పాటు పరికరాలతో పనులు చేపడుతున్నారు. రేయింబవళ్లు పనులు జరుగుతుండగా.. ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంది. మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనుల బాధ్యతలను చూస్తున్నారు.

కేంద్రం సర్దుబాటు..: అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15000 కోట్ల రూపాయల సాయం అందించిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే వార్షిక బడ్జెట్లో ఈ నిధులను సర్దుబాటు చేసింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులను సమకూర్చింది. అయితే అప్పట్లో అమరావతిపై విష ప్రచారం చేసి ఈ సాయాన్ని అడ్డుకోవాలని చూశారు. కానీ స్వయంగా పరిశీలించిన ఆ రెండు బ్యాంకుల ప్రతినిధులు నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడు ప్రపంచ స్థాయిలో పనులు జరుగుతుండడంతో.. మరో 15 వేల కోట్ల అదనపు నిధుల మంజూరుకు సైతం సుముఖత వ్యక్తం చేశారు. అదే జరిగితే అమరావతిలో మిగిలిన ప్రధాన నిర్మాణాలు సైతం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. నిజంగా అమరావతికి ఇది శుభవార్త.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణం
ఆదివారం
18-10-2026
3

ఆ ఇద్దరికీ అగ్నిపరీక్ష!

అయితే ఈ ఎన్నికలు సీనియర్లకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోకపోతే పొలిటికల్ కెరీర్ క్లోజ్ కాక తప్పదు. అందుకే బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని ముందుగానే వ్యూహరచన చేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావులకు ఇది ఒక అగ్ని పరీక్ష. విజయనగరం కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత బొత్స సత్యనారాయణ పై ఉంది. ఇంకోవైపు శ్రీకాకుళం కార్పొరేషన్ తో పాటు ఇతర మున్సిపాలిటీల విషయంలో కూడా ధర్మాన ప్రసాదరావుకు బాధ్యత ఉంది. దీంతో ఆ ఇద్దరూ సీనియర్లు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు.

కుటుంబంలో చీలికతో బొత్స..

విజయనగరంలో చిన్న శ్రీను పార్టీకి గుడ్ బై చెప్పడంతో బొత్స సత్యనారాయణ కుటుంబంలో పూర్తిగా చీలిక వచ్చింది. ముఖ్యంగా బొత్స సత్యనారాయణకు ఇది షాకింగ్ విషయం. ఏం చేయలేని స్థితి ఆయనది. ఈ పరిస్థితుల్లో ఆయన మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామితో చేతులు కలిపారు. పేరుకే ఆ ఇద్దరు ఒకే పార్టీ కానీ.. ఇద్దరు మధ్య విభేదాలు కొనసాగుతూ వచ్చాయి. గతంలో కాంగ్రెస్లో ఉన్నప్పుడు కూడా ఆ ఇద్దరి నేతల మధ్య అంతగా సఖ్యత ఉండేది కాదు. కానీ ఇప్పుడు కుటుంబంలో చీలిక వచ్చిన తర్వాత బొత్స కోలగట్లతో చేతులు కలిపారు. కోలగట్ల వీరభద్ర స్వామి కుమార్తె శ్రావణిని విజయనగరం మేయర్ అభ్యర్థిగా రంగంలోకి దించారు. అయితే అక్కడ కూటమి బలంగా ఉంది. అక్కడ వైసీపీకి ఇబ్బందులు తప్పేలా లేవు.

సరైన అభ్యర్థి లేక..

అదే సమయంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కు అగ్నిపరీక్ష. ఆయన సొంత నియోజకవర్గం శ్రీకాకుళం. అక్కడ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్నాయి. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించారు. ఇక్కడ వైసిపికి సరైన అభ్యర్థి లేరు. ఈ పరిస్థితుల్లో ధర్మాన కొత్త ఎత్తుగడ వేశారు. టిడిపిలో సుదీర్ఘకాలం ఉన్న గుండ కుటుంబాన్ని వైసీపీలోకి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్య నారాయణ భార్య, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవిని వైసిపి తరఫున మేయర్ అభ్యర్థిగా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఆమె వైసీపీలో చేరేందుకు కొంత ఇబ్బంది పడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ కొత్త అభ్యర్థిని రంగంలోకి దించింది టిడిపి. ధర్మాన ప్రసాదరావు పై టిడిపి అభ్యర్థి శంకరరావు ఏకంగా 50 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అందుకే ఇక్కడ మేయర్ అభ్యర్థి విషయంలో కూడా వైసిపికి అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. ఒకవేళ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిని వైసీపీలోకి రప్పించి పోటీ చేయించినా.. ఆమె ఓటమి చవిచూసినా ధర్మాన పొలిటికల్ కెరీర్ ముగిసినట్టే.





300కు పైగా మండలాల్లో కరువు

(మొదటి పేజీ తరువాయి)

కసరత్తు మమరం చేసింది రేవంత్ సర్కార్.

వర్షపాతం లోటు..

ఈ ఏడాది జూన్ నుంచి తీవ్ర వర్షాభావం వెంటాడుతోంది. వర్షపాతంలో లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఖరీఫ్ పై పెను ప్రభావం ఉంది. 11.18 లక్షల ఎకరాలపై కరువు ప్రభావం ఉంది. దాదాపు 300 మండలాలకు పైగా కరువు ఛాయలు అలుముకున్నాయి. ఇంకోవైపు రిజర్వాయర్లలో కనీస స్థాయిలో కూడా నీరు లేదు. డెడ్ స్టోరేజ్ కి చేరుకున్నాయి జలాలు. కాలువులతో పాటు చెరువులు ఖాళీగా కనిపిస్తున్నాయి. దీంతో ఈ ఏడాది ఒరిస్సాగు సజావుగా ముందుకు వెళ్లేలా లేదు. వాస్తవానికి వరి సాగు విస్తీర్ణం గత ఏడాది 69.19 లక్షల ఎకరాలు.. కానీ ఈ ఏడాది 57.4 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగయింది. వరి పంటలతో పాటు పత్తిపై కూడా ప్రభావం చూపింది

తాగునీటి కష్టాలు..

రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలకు తాగునీటి కష్టాలు కూడా ప్రారంభం అయ్యాయి. సింగూరు జలాలు డిసెంబరు వరకే అని తెలుస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. మిషన్ భగీరథకు 50 టీఎంసీలు, హైదరాబాద్ వాటర్ బోర్డుకు 20 టీఎంసీలు అవసరం. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలకు సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో కృష్ణా ప్రాజెక్టుల నిల్వ సామర్థ్యం 20070 టీఎంసీలకు గాను 71 శాతం లోటుతో.. 78.5 టీఎంసీల నిల్వలే ఉన్నాయి. గోదావరి బేసిన్ లో 145.7 టీఎంసీలకు 34% లోటుతో 96 టిఎంసిలు నిల్వలు మాత్రమే ఉన్నాయి. ప్రత్యేకించి సింగూరు జలాశయం నిలవ సామర్థ్యం 29.91 టిఎంసిలు కాగా.. ప్రస్తుతం మూడు టీఎంసీల నిల్వలే ఉన్నాయి. అవి డిసెంబర్ వరకే సరిపోతాయి. రాష్ట్రవ్యాప్తంగా 40434 చెరువులకు గాను.. 40 శాతం వాటిలో పావు వంతు కంటే తక్కువ నీరు ఉంది. ఈ పరిస్థితుల్లో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకుంటూ మిగులు ఉన్నచోట మాత్రమే పంటలకు ఒక తడి ఇవ్వాలని అధికారులు ప్రతిపాదించారు. హైదరాబాదులో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉంది. 14.5 లక్షల నల్ల కనెక్షన్ల ద్వారా 1.30 కోట్ల మందికి తాగునీరు సరఫరా అవుతుంది. ఈ ఏడాది డిసెంబరు నాటికి సింగూరు, మంజీరా పరిధిలో సరఫరా లోటు ఏర్పడి మూడు లక్షల కనెక్షన్లపై ప్రభావం పడవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో అధికారులు సిద్ధపడుతున్నారు.

విజయవాడ హైవేపై కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్

దసరా పండుగ పురస్కరించుకుని హైదరాబాద్ నగరవాసులు భారీ సంఖ్యలో సొంతూళ్లకు పయనమవడంతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం నుంచి వాహనాలు పోటెత్తాయి. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. పండుగ సెలవుల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నుంచే ప్రయాణాలు ప్రారంభం కాగా, శనివారం ఉదయానికి రద్దీ మరింత తీవ్రమైంది. విజయవాడ వైపు వెళ్లే వాహనాలతో టోల్‌ప్లాజా పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. సాధారణ రోజుల్లో కొద్ది నిమిషాల్లోనే దాటాల్సిన టోల్‌గేట్‌ను దాటేందుకు గంటల సమయం పడుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు, ఇదే మార్గంలోని చౌటుప్పల్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతుండటం ట్రాఫిక్‌కు అదనపు ఆటంకంగా మారింది. నిర్మాణ పనుల



కారణంగా వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదుగా నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో, ఇది వాహనాలు నిలిచిపోవడానికి మరో ప్రధాన కారణంగా నిలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు రంగంలోకి దిగి, టోల్‌ప్లాజా వద్ద రద్దీని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని మోహరించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసే క్రమంలో కొన్ని వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లిస్తున్నారు. అయినప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో రాకపోకలు నెమ్మదిగానే సాగుతున్నాయి. పండుగ ప్రయాణాలు పూర్తయ్యే వరకూ ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



కరెంట్, నీళ్ల విషయంలో జాగ్రత్త.. భట్టి కీలక విజ్ఞప్తి

రాష్ట్రంలో 20 వేల మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్

ఎల్ నినోతో మారుతున్న వాతావరణ పరిస్థితులు

అక్టోబర్‌లోనూ తగ్గని ఎండల తీవ్రత

విద్యుత్, నీటిని ఆదా చేయాలని ప్రజలకు పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 18: ఒకప్పుడు అక్టోబర్ వచ్చిందంటే చలి మొదలయ్యేది.. ఇప్పుడు మాత్రం ఎండల నుంచి ఉపశమనం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. వాతావరణంలో వస్తున్న ఈ మార్పులు విద్యుత్ వినియోగం, నీటి అవసరాలపై ప్రభావం చూపుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఇప్పటికే 20 వేల మెగావాట్లకు చేరిన నేపథ్యంలో, ప్రజలు కరెంట్‌తో పాటు నీటిని కూడా అవసరమైనంత మేరకే వినియోగించాలని కోరారు.

పెరిగిన విద్యుత్ అవసరాలు

ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో విద్యుత్ వినియోగం పెరుగుతోందని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు ఇలాగే మారుతున్నప్పుడు విద్యుత్, నీరు వంటి కీలక వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

అక్టోబర్‌లోనూ ఎండలేంటి?

గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గతంలో చలి నుంచి కాపాడుకునేందుకు చర్యలు తీసుకునేవాళ్లమని, ఇప్పుడు ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులే ఈ పరిస్థితులకు కారణమని అభిప్రాయపడ్డారు.

బతుకమ్మ అవార్డుల కార్యక్రమంలో విజ్ఞప్తి


శనివారం హైదరాబాద్‌లో జరిగిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు పురస్కారాలు అందజేసిన అనంతరం మాట్లాడారు. మారుతున్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని సహజ వనరుల వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. విద్యుత్, నీటిని పొదుపుగా వాడటం ద్వారా వనరులపై అనవసరమైన ఒత్తిడిని తగ్గించవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు

నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు


క్రైమ్ మిర్రర్, పాలకీడు : పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో నవభారత్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం గ్రామంలోని మహిళలందరూ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని, అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పురోహితులు నరసింహ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, నవభారత్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్

కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ని శిరీష సత్తూరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే, ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని తులసి వనంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని



అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు శిరీష సత్తూరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595




నవరాత్రి ఉత్సవాల్లో ఈర్ల రాజు ప్రత్యేక పూజలు

అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు

అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17: పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండలం అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కిష్టారెడ్డిపేట్‌లో దొంతు పెంటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, దుర్గా నగర్ కాలనీలో సముద్రాల రాకేష్, ఆయన మిత్రుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పటేల్‌గూడలోని సూర్యోదయ కాలనీలో రఘు, ఆయన మిత్రులు, పటేల్‌గూడలో రొయ్యల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, హరివిల్లు కాలనీలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో ఈర్ల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తే సేవ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని



అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ధర్మాన్ని ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు మానవత్వాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సముద్రాల రాకేష్ గుప్తా, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, రొయ్యల రాజు ముదిరాజ్, కమ్మరి భాస్కర్ చారి, భైరవ్, నాగరాజ్, శ్రీనివాస్, కల్వకుంట్ల రాకేష్ గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్, దేవేందర్, రఘు, భవానీ మాలధారులు, బీజేపీ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు

పలు ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకున్న ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పలు ప్రాంతాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరంగూడ డివిజన్ మాజీ కౌన్సిలర్ ప్రమోద్ రెడ్డి ఆహ్వానం మేరకు నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని సిరికి ఆఫీస్, ఎఫ్ పార్క్, నేతాజీ ఫంక్షన్ హాల్, ఓల్డ్ ఎం.ఐ.జీ. బి పార్క్‌లలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఓల్డ్ ఎం.ఐ.జీ. బి పార్క్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. అంతకుముందు భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే అమ్మవారి పూజకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ దేవీ నవరాత్రులు అమ్మవారి శక్తి, వైభవానికి ప్రతీకలని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

వాయిల సింగవరంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

ముదిరాజ్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ.. భారీగా హాజరైన భక్తులు





అనంతగిరి 17 (క్రైమ్ మిర్రర్): అనంతగిరి:మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ముదిరాజ్ కాలనీ యువత ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా ముదిరాజ్ కాలనీ యూత్ సభ్యులు ఐక్యంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది.గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. యువకులు స్వయంగా వడ్డిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు యువతలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని గ్రామ పెద్దలు కొనియాడారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముదిరాజ్ కాలనీ యూత్ సభ్యులను గ్రామ సర్పంచ్ తో పాటు పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ కంటూ రమాదేవి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, గద్దె రఘు, గద్దె రామారావు, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కంటూ నాగార్జున, కంటూ వేణు, చుండూరి మురళి, కంటూ శ్రీకాంత్, కొల్లు సుబ్బారావు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

కలెక్టరేట్, సదాశివపేటలో వేడుకల్లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి


సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్, సదాశివపేటలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగుల ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా






పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే అరుదైన పూల పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ప్రత్యేకతను, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్‌పర్సన్ రేణుకా చిరు, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్, చందానగర్‌లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్...



క్రైమ్ మిర్రర్ మియాపూర్: శ్రీ దేవి శరన్నవరాత్రి--దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మియాపూర్ హెచ్ఎమ్‌టీ స్వర్ణపురి కాలనీ, చందానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. మియాపూర్ మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లోని హెచ్ఎమ్‌టీ స్వర్ణపురి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు కమిటీ సభ్యులు రాకేష్, నవీన్ ఆహ్వానం మేరకు హాజరై, దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా చందానగర్‌లో శ్రీ కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారికి హారతి సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు ప్రజల్లో భక్తిభావం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. అన్నదానం మానవత్వం, సోదరభావం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమాల్లో వీరేంద్ర గౌడ్, రవీందర్ రెడ్డి, రాంచందర్ గౌడ్, రవికుమార్, మధు, నర్సింగ్, శరత్, కామినేని వాసు, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, సతీష్, శశి తదితరులతో పాటు కమిటీ సభ్యులు, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నీలం మధుకు టిపిసిసి సూచనలు

నార్సింగిలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17: మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ శనివారం నార్సింగిలోని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల సన్నద్ధతపై మహేష్ కుమార్ గౌడ్ పలు కీలక సూచనలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని, ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కష్టపడి పనిచేయాలని సూచించారు.

అంగడిపేటలో వైభవంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి కుంకుమార్చన: ఘనంగా అన్నప్రసాద వితరణ

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించి భక్తిశ్రద్ధలతో సేవించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కనకదుర్గ అసోసియేషన్ శరన్నవరాత్రి ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా అంగడిపేటలో అమ్మవారు కొలువై ఉండి భక్తుల కోర్కెలు తీరుస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో కమనీయంగా, ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే మహిళలకు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది



కలగకుండా యూత్ కమిటీ సభ్యులందరూ దగ్గరుండి అన్ని ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా చెట్లు నాటించారని సర్పంచ్ భర్తపై ఆరోపణలు..!

అడ్డువస్తే అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరింపులు!

తమ రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని బాధితుడు మహేష్ గౌడ్ ఆవేదన..

క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ గ్రామంలో తమ భూమికి వెళ్లే రోడ్డుకు అడ్డంగా హరితహారం మొక్కలు నాటించారని, దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామానికి చెందిన గుండ్లకుంట మహేష్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే గ్రామ సర్పంచ్ భర్త అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

రోడ్డుకు అడ్డంగా మొక్కలు నాటించారని ఆరోపణ

శనివారం విలేకరులతో మాట్లాడిన బాధితుడు మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 532/అ/2లో తమకు 10 గుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. ఆ భూమికి వెళ్లేందుకు ఉపయోగించే రోడ్డుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటించారని ఆరోపించారు. దీంతో తమ భూమికి వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఇబ్బందులు



ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరింపులు!

రోడ్డుకు అడ్డంగా మొక్కలు నాటించడంపై ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసు నమోదు చేయించి మీ అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నారని మహేష్ గౌడ్ ఆరోపించారు. తమ భూమికి వెళ్లే మార్గంలో ఆటంకాలు కల్పించడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.



అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని బాధితుడు కోరారు. తమ భూమికి వెళ్లేందుకు ఉపయోగించే మార్గంలో రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ నేత కంజర్ల కృష్ణమూర్తి...

క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి భారతి నగర్ డివిజన్ ఎంఐజీలో జరిగిన వివిధ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భారతదేశం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

బాలాజీ నగర్ లో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు
మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం



కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ సాయిబాబా దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మి మాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దుర్గాదేవి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తితో మొక్కులు సమర్పించారు. అనంతరం సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు లభించి, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు, ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులందరికీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.



నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు

ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్

బాలానగర్, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల క్రైమ్ మిర్రర్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిట్యాల పట్టణం, శ్రీ కనకదుర్గ ఆలయం, అమ్మవారి రథోత్సవాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఘనంగా ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గారు, కొబ్బరికాయ కొట్టి రథాన్ని లాగి రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ,కౌన్సిలర్లు , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





శరన్నవరాత్రి వేడుకలో డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి


బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ ప్రాంతాల్లో దసరా శరన్నవరాత్రి వేడుకలో భాగంగా రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్, బడంగ్‌పేట్, మరియు అల్మాస్‌గూడ ప్రాంతాల్లో వెలిసిన దుర్గా మాతా మండపాలను సందర్శించారు. అక్కడ కొలువుదీరిన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోభాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి కుమార్, టేకుల శశిధర్ రెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, అమృత నాయుడు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తమ సహచర డ్రిల్లర్ కు ఆర్థిక సహాయం



చిట్యాల క్రైమ్ మిర్రర్: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జనపాల లింగస్వామి (డ్రిల్లర్) ఇటీవల ఆఫ్రికాలోని జాంబియా లో ప్రమాదవశాత్తు మరణించడశీ జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న సహచర బోరింగ్ డ్రిల్లర్స్ తమ అసోసియేషన్ తరుపున 82,000 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. తమ సహచర మిత్రున్ని కోల్పోయాశీ అనే భాద ఒక వైపు తన కుటుంబానికి ఎదో సహాయం చేయాలని ఆలోచన మరో వైపు ఈ సందర్భంగా తన సహచర మిత్రులు ఈ సహాయం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు గ్రూప్ అడ్మిన్లు కురుపటి లింగయ్య, నగేష్,బొడ్డు శ్రీను, శ్రీను ,గ్రూప్ సభ్యులు కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో అదుకున్న అసోసియేషన్ సభ్యులకు మరియు డ్రిల్లర్ల కు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో శ్రీ దుర్గామాత దర్శనం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో శ్రీ దుర్గామాత ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఏడవ రోజు అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సంపద, సౌభాగ్యం, ఐశ్వర్యానికి ప్రతీక అయిన శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు. భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో ఏఐసీసీ – విచార్ విభాగ్ కో--ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ కోలేం రాజవర్ధన్ రెడ్డి, పుట్టగల అశోక్, రవీందర్, నరసింహ, పుట్టగల జగన్, పల్లె సాయికిరణ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జిఎం కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు






మందమర్రి టౌన్ అక్టోబర్ 17 క్రైమ్ మిర్రర్: తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న అనుబంధానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఏరియా జిఎం,సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో వేడుకల్లో పాల్గొని,సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలతో సందడి చేశారు.కార్యాలయ ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ,మహిళా శక్తిని గౌరవించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు.జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగులంతా ఒకే కుటుంబంలా కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఐక్యతకు, స్నేహభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.ప్రకృతికి, మానవాళికి మధ్య ఉన్న విడదీయలేని అనుబంధాన్ని ఈ పండుగ చాటిచెబుతుందన్నారు. మహిళా ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం జి.ఎల్.ప్రసాద్,శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్,డీజీఎం పర్సనల్ సీహెచ్.అశోక్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి,సీనియర్ పీఓ సత్యనారాయణ,లేడీస్ క్లబ్ సభ్యులు లక్ష్మి రఘుకుమార్, వాసవి,పద్మప్రియ,ఏజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సీహెచ్ సృజన గీతిక, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ టి.జ్యోతి జీఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

బాలాపూర్ లో ఘనంగా శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో శ్రీ దుర్గామాత ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఏడవ రోజు అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సంపద, సౌభాగ్యం, ఐశ్వర్యానికి ప్రతీక అయిన శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు. భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో ఏఐసీసీ – విచార్ విభాగ్ కో--ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ కోలేం రాజవర్ధన్ రెడ్డి, పుట్టగల అశోక్, రవీందర్, నరసింహ, పుట్టగల జగన్, పల్లె సాయికిరణ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 18-10-2026



అమ్మవారి ప్రతి పేరులోనూ ఒక జీవితం...

ఒక సందేశం...మనిషి ఎలా బతకాలో చెప్పే ఒక అర్థం ఉంది

దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : దేవీ శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామంలో కొలువైన రామాలయం, కేపీహెచ్బీ 9వ ఫేజ్ లలో ఏర్పాటు చేసిన పలు మండపాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి అని అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ల అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజి రెడ్డి, పవన్, భార్గవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ పట్ల ప్రభుత్వ చిన్నచూపు ఎందుకు?

ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు కొల్లా శంకర్



కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ వాసులు తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఇక్కడి కెపిహెచ్బి స్థానికుల పట్ల ప్రభుత్వం, అధికారుల వైఖరి ఎందుకు ఇంత చిన్నచూపుగా ఉందంటూ జనసేన నాయకులు కొల్లా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వీర్యంగా మారిన పార్కులు మొక్కలు పెరిగి, చెత్తాచెదారంతో పార్కులు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి, భయాందోళన కలిగిస్తున్న పాముల బెడద, కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేకపోవడం, పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు సంచరిస్తుండటంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

తాగుబోతులకు అడ్డాగా మారిన 4 ఫేస్ పార్కులు

రాత్రి వేళల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. గంజాయి, మద్యం విచ్చలవిడిగా సేవిస్తూ స్థానికులను, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకునే వారే లేరు. రాత్రివేళల్లో పోలీసు గస్తీ (పాత్రోలింగ్) పెంచాలని తెలియజేసారు. తక్షణమే కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ వాసుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర (అడ్వాకెట్), వీరామహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పిజిఆర్ కాలనీలో కన్నుల పండుగగా బతుకమ్మ' సంబరాలు..!

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్





కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ లో వేపకాయల బతుకమ్మ' వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు మహిళలు, ఆడపడు చులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకలకు మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఇందిరమ్మ చీరలు ధరించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఎల్లమ్మబడ్డ పరిసరాల నుంచి మహిళలు, ఆడపడుచులు తీరొక్క పువ్వులతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను ఇళ్ల నుంచి డప్పు చప్పుళ్ల మధ్య బిజార్ నగర్ ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. బతుకమ్మలను మధ్యలో ఉంచి, వృత్తాకారంలో తిరుగుతూ... 'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల గుమ్మా', 'మా తల్లీ బతుకమ్మ...' అంటూ శ్రావ్యంగా పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆడిపాడిన తీరు అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ బతుకమ్మ ఆటపాటలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఆవిష్కరించాయి. ఈ బక్కమ్మ వేడుకలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసీసీ చైర్మన్ పారిజాతం, ఫిషర్ మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు ఇది ఎంతో ప్రత్యేకమైనది" అన్నారు. నేటి సంబరాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నాయని, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవితంలో ఒక అవిభాజ్య భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, శాంతియుతంగా సాగేలా పర్యవేక్షించిన జగద్గిరిగుట్ట పోలీసులకు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన పట్వారి శశిధర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

చండూరు మార్కండేయ ఆలయంల శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఇక్కత్ పట్టు చీరెను సమర్పించిన మాస్టర్ వీవర్ గంజి యాదగిరి-యశోద దంతపతులు



చండూరు,క్రైమ్ మిర్రర్ః చండూరు మార్కండేయ ఆలయంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వరి మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడోవ రోజు శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కర్తలు ఏలె శ్రీనివాసులు-సంధ్య దంపతులు. మాస్టర్ వీవర్ గంజి యాదగిరి-యశోద దంపతులు అమ్మవారికి ఇక్కత్ పట్టు చీరెను సమర్పించారు. అన్నదాన వితరణకు సహకరించిన వారు చెరుపల్లి భిక్షమయ్య-శోభ దంపతులు, వారి కుమార్తె డా. హరిణి. కంకణదారులకు అన్నప్రసాద దాత కర్నాటి విద్యాసాగర్-కరుణశ్రీ దంపతులు. నిత్య పులిహోర దాత జూలూరు కృష్ణయ్య-పద్మ దంతపులు. ఇక్కత్ చీరల దాతలు గంజి యాదగిరి-యశోద,జూలూరు ఆంజనేయులు-పద్మ, జూలూరు శ్రీనివాసులు-సునీత, చిలుకూరి శ్రీనివాసులు-రాధిక, పగిడిమర్రి శ్రీనివాసులు-జయలక్ష్మి, చిలుకూరి నర్సింహ్మా-లక్ష్మమ్మ, చెరపల్లి అంజయ్య-యాదమ్మ, కలిమికొండ మహేష్-గిరిజ, పద్మావతి హాండ్లూమ్స్(యేశాల హరీష్.నవరాత్రిలలో నిత్యపూల దండల దాతలు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, అర్చక దాత పాల్వాయి ప్రవంతిరెడ్డి,హోమ సామగ్రి దాత కోడి వెంకటేశం-కళమ్మ, పూజా సామగ్రి దాత జూలూరు శేఖర్-వరలక్ష్మి, అమ్మవారికి నిత్య లడ్డూల దాతలు ఏలె శ్రీనివాసులు, కోడి శివశంకర్‌వస్తురూపేణ దాతలు కటకం రమేష్, ఏలె శ్రీనివాసులు, జూలూరు వెంకటేశం, పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులు ఉత్సవ కమిటీ వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఆలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. అలాగే అమ్మవారి చీరల వేలం పాటలో ఆసక్తి గల భక్తులు తమ పేరును ఫోన్ నెం. 9985041123, 8885440002, 9885751117, 8142246328లకు సంప్రదించాలని తెలిపారు.

శ్రీమహాలక్ష్మి దేవిగా అమ్మవారి దివ్య దర్శనం.. కట్టమైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు!

అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



గండిపేట : క్రైమ్ మిర్రర్ : శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి, యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. శరన్నవరాత్రుల్లో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం సకల శుభాలకు, ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.




శంకర్ పల్లి. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సానిటేషన్ కిట్ల పంపిణీ శంకర్‌పల్లి మున్సిపాలిటీలో కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సానిటేషన్ కిట్లను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన రక్షణ పరికరాలను వినియోగించడం ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ కె.కావ్య

రామచంద్రాపురం, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ కె.కావ్య అన్నారు. రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్‌లో ఉన్న పటాన్‌చెరు సర్కిల్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కె.కావ్య ఆధ్వర్యంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ విశిష్టతను గుర్తుచేసుకున్నారు. పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పద్ధతిలో వేడుకలను జరుపుకున్నారు. కార్యాలయ ప్రాంగణం బతుకమ్మ సంబరాలతో సందడిగా మారింది.



దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు



కూకట్ పల్లి, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

రాచకొండ గణేష్ -- రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

కొత్తగూడెంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, కొత్తగూడెం గ్రామంలోని బొడ్రాయి వద్ద శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి రాచకొండ గణేష్ -- రమాదేవి దంపతులు ఆధ్వర్యం వహించారు. భక్తులకు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అన్నదానం మహాదానమనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో ఐకమత్యాన్ని, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



డిండి ప్రాజెక్టుకు ఏదుల నుంచే నీళ్లివ్వాలి

క్యాబినెట్ తీర్మానం మేరకు పనులు పూర్తి చేయాలి మంత్రి జూపల్లి కృష్ణారావుకు జక్కలి ఐలయ్య యాదవ్ విజ్ఞప్తి

క్రైమ్ మిర్రర్ ?,సంస్థాన్ నారాయణపురం:- ఫ్లోరైడ్ సమస్యతో దశాబ్దాలుగా బాధపడుతున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు అందించేందుకు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని అందించాలని, ఈ మేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ప్రాజెక్టు రిజర్వాయర్ల పనులు ప్రారంభించినా నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని అందించాలని నిర్ణయించి,



హెడ్‌వర్క్స్, టన్నెల్, కాలువల నిర్మాణానికి రూ.1,800 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. అయితే, ఇటీవల డిండి ప్రాజెక్టును రద్దు చేయాలనే డిమాండ్లు, శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి నీటిని తరలించాలనే ప్రతిపాదనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.వివిధ ప్రత్యామ్నాయాలపై సర్వేలు, సాంకేతిక పరిశీలనల తర్వాతే ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. రెండు జిల్లాల మధ్య జలవివాదాలు సృష్టించే ప్రయత్నాలకు తావివ్వకుండా, ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని కొనసాగించాలని కోరారు. అవసరమైన భూసేకరణ చేపట్టి, నిర్మాణ పనులను వేగవంతం చేసి డిండి ప్రాజెక్టును పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు.

నల్లగొండ పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మహిళల సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, ఆయన సతీమణి పూజా పవార్, పోలీస్ కుటుంబ సభ్యులు, మహిళా పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ, మహిళలు సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పవార్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు, అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను, ఆత్మీయతను, సోదరభావాన్ని పెంపొందిస్తుందని, కుటుంబ సభ్యులందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచుతుందని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని పూజించడం మన తెలంగాణ సంప్రదాయంలోని విశిష్టత అని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, కళలు,




ఆచారాలను కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తూ, అనేక సందర్భాల్లో పండుగలు, కుటుంబ వేడుకలకు దూరంగా ఉండాల్సి వస్తుందని తెలిపారు. పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల త్యాగాలు, సహకారం ఎంతో విలువైనవని, వారి మద్దతుతోనే పోలీసులు మరింత అంకితభావంతో విధులు నిర్వహించగలుగుతున్నారన్నారు. పోలీసు కుటుంబ సభ్యులందరూ ఇలాంటి వేడుకల్లో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయత, ఐక్యత మరింత బలపడతాయని పేర్కొన్నారు. పండుగలు మన జీవితాల్లో సంతోషాన్ని నింపడమే కాకుండా, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాల్లో, అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పీ మల్లారెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, మహిళా ఎస్ఐలు శ్రావణి, అమ్రీన్, మమత, సీఐ నాగరాజు, ఆర్ఐలు సంతోష్, సూరపు నాయుడు, కళ్యాణ్ రాజ్, మహిళా సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలను నింపగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. సంప్రదాయబద్ధమైన పాటలు, ఆటలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే ఆశయాలను కొనసాగించాలి:

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మరియు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..సమాజంలో అణగారిన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆ మహనీయులు జీవితాంతం నిరంతరం పోరాడారని కొనియాడారు. వారిద్దరూ చూపిన బాటలో నడవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,



అంబేద్కర్ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు

గంధంగూడ వాసవి ఆలయంలో వైభవంగా మహా చండీ హోమం

మహాలక్ష్మీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.. 300 మందికి అన్నప్రసాద వితరణ

గండిపేట(క్రైమ్ మిర్రర్): గంధంగూడలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం సప్తమి సందర్భంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులను సాదరంగా ఆహ్వానించారు. ఉదయం 5 గంటలకు ముగ్గురమ్మలకు అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు సంకల్పం, గణపతి పూజ నిర్వహించగా, 9 గంటలకు మండపారాధన అనంతరం మహా చండీ హోమం ప్రారంభమైంది. వేద పండితుల ఆధ్వర్యంలో మూడు హోమగుండాల్లో 15 మంది దంపతులు పాల్గొని హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు 13 అధ్యాయాలు, 700 శ్లోకాలతో మంత్రోచ్ఛారణలు చేయగా, భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయి వాసవి మాత జయజయధ్వానాలు చేశారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. మహీపతి



ప్రకాష్, నాగశ్రీ దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయానికి వచ్చిన సుమారు 300 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు వరుస క్రమంలో అన్నప్రసాదం అందజేశారు. అరటి పండ్లను మలిపెద్ది రాములయ్య అందించగా, మహాలక్ష్మి హార్డ్‌వేర్ సంస్థ అల్పాహారానికి సహకరించింది. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతకు శ్రీ వెంకటరమణ జ్యువెలర్స్ తరఫున బంగారు నాణెం బహుమతిగా ప్రకటించారు. పలభట్ల సతీష్ కుమార్, అరుణ దంపతులచే ఎంపిక చేసిన లక్కీ డ్రాలో నాదెళ్ల సంధ్య విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతిని సాయంత్రం కార్యక్రమం అనంతరం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి కుంకుమార్చన, పారాయణం కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించనున్నారు. ఈ ఉత్సవాలను కన్వీనర్లు కౌకుంట్ల వినయ్ కుమార్, మంచికంటి నరసింహారావు, సోమిశెట్టి చెన్న కేశవులు సమన్వయం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథం సురేందర్, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి సుధాకర్ గుప్తా, సలహాదారులు, మహిళా కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించారు.

చౌటుప్పల్‌లో ఘనంగా వేదలేక్స్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వేదలేక్స్ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేదలేక్స్ సంస్థకు చెందిన ఎల్ఈఓ స్టార్ డాక్టర్ కీర్తన రెడ్డి మేడమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రిబ్బన్ కట్ చేసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కీర్తన రెడ్డి మేడమ్ వేదలేక్స్ ఉత్పత్తుల గురించి, వాటి వినియోగం, ఆరోగ్య పరిరక్షణలో సరైన అవగాహన యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఉత్పత్తులను ఉపయోగించే ముందు వాటి వివరాలను తెలుసుకోవాలని, అవసరమైనప్పుడు వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఈ నూతన బ్రాంచ్ ప్రారంభంతో చౌటుప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలకు వేదలేక్స్ ఉత్పత్తులు, సంస్థ కార్యకలాపాల గురించి మరింత సమాచారం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా వేదలేక్స్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. వేదలెక్స్ వేదలేక్స్ నూతన బ్రాంచ్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించే కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు

దుర్గామాత ఆలయాల్లో మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ పరిధిలోని వివిధ దుర్గామాత ఆలయాలను మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, వైఎస్ఆర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ సంబరాలు.. ఘనంగా కార్నివాల్

హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న ప్రత్యేక వేడుకలు

హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళల వైభవాన్ని చాటిచెప్పేలా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఆదివారం బతుకమ్మ కార్నివాల్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో అక్టోబర్ 18 సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కళారూపాలు, స్థానిక ఉత్పత్తుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ విశిష్టతను ప్రతిబింబించేలా ట్యాంక్‌బండ్‌పై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. బతుకమ్మ సంబరాలతో పాటు ఒగ్గు కథ, చిందు భాగవతం, పేరిణి నృత్యం వంటి సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ జానపద కళల గొప్పతనాన్ని నగరవాసులకు, సందర్శకులకు పరిచయం చేయనున్నారు. కార్నివాల్‌లో భాగంగా ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులు, ఆభరణాలు, చేనేత వస్త్రాలు, సంప్రదాయ దుస్తులు, ఇతర స్థానిక ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి ప్రజలకు పరిచయం చేసుకునేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలవనుంది. తెలంగాణ సంప్రదాయ వంటకాలు, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారాలకు మద్దతు అందించడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని హెచ్ఎండీఏ పేర్కొంది. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, సంప్రదాయ కళలను ప్రోత్సహించడం, ప్రజలను పండుగ సంబరాల్లో భాగస్వాములను చేయడం లక్ష్యంగా ఈ కార్నివాల్‌ను నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి బతుకమ్మ పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించాలని నగరవాసులకు, సందర్శకులకు హెచ్ఎండీఏ ఆహ్వానం పలికింది. బతుకమ్మ పాటలు, సంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, స్థానిక ఉత్పత్తుల స్టాళ్లతో ట్యాంక్‌బండ్ పండుగ శోభను సంతరించుకోనుంది..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 18-10-2026

ప్రగతి కాలనీలో ఇంటింటికీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం

కాటేదాన్‌లో అర్హులైన పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియ చేపట్టిన బీజేపీ నాయకులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్ పరిధి ప్రగతి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కాలనీలోని ఇళ్లకు వెళ్లి అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పట్టభద్రుల ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన వారు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని నాయకులు తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రుల వివరాలను సేకరించి, ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోద పాండు యాదవ్, డివిజన్ ఎమ్మెల్సీ కన్వీనర్ నవారు మురళీధర్ రెడ్డి, కో-కన్వీనర్లు కె. శ్రీకాంత్ రెడ్డి, పి. సంతోష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మరాజు నరసింహ, కొప్పకుల బాబు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఉడుత లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులైన వారందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

ఎంజీఐటీలో ఘనంగా ముగిసిన 'మాజిస్టెక్--2026' సాంకేతిక సంబరాలు

రెండు రోజుల పాటు విద్యార్థుల సాంకేతిక ప్రతిభకు వేదిక.. జాతీయ స్థాయిలో మెరిసిన వినూత్న ఆవిష్కరణలు





గండిపేట(క్రైమ్ మిర్రర్): విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో గండిపేటలోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం 'మాజిస్టెక్--2026' ఘనంగా ముగిసింది. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టీఈ) విద్యార్థుల విభాగం, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక ప్రతిభను వెలికితీయడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, వివిధ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య విజ్ఞాన మార్పిడికి అవకాశం కల్పించడం ఈ సింపోజియం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. రెండు రోజుల పాటు కళాశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహం, సాంకేతిక ప్రదర్శనలు, పోటీలతో సందడిగా మారింది. మాజిస్టెక్--2026లో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్ క్విజ్, డ్రోన్ అండ్ రోబోటిక్స్, ఆటో క్విజ్, సర్క్యూట్ రిలే, ఎలక్ట్రో బ్లిట్జ్, ఫన్ స్పార్క్, సైబర్ హంట్, మెటా క్వెస్ట్, సర్క్యూట్ అమెండింగ్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీలు విద్యార్థుల్లో జట్టు స్ఫూర్తి, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించాయి. వివిధ విభాగాల విద్యార్థులు తమ ఆలోచనలను పరస్పరం పంచుకుంటూ సాంకేతిక అంశాలపై చర్చలు జరిపారు. మాజిస్టెక్--2026లో భాగంగా ఎంజీఐటీలోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (హైదరాబాద్ చాప్టర్) సహకారంతో జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సదస్సు మెటాలోన్ మల్టీవర్స్--2026ను నిర్వహించింది. ఈ కార్యక్రమం సింపోజియంలోని ప్రధాన ఆకర్షణల్లో ఒకటిగా నిలిచింది. ఎంజీఐటీ మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విశిష్ట పూర్వ విద్యార్థి, 2023లో జేఎన్‌టీయూహెచ్ బంగారు పతకాన్ని సాధించిన జి. ప్రణవ్ ఈ సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ), బాసర, జేఎన్‌టీయూహెచ్, హైదరాబాద్ తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మెటాలోన్ మల్టీవర్స్--2026లో భాగంగా మెటా క్విజ్, సాంకేతిక పత్ర సమర్పణ, పోస్టర్ ప్రెజెంటేషన్, మెటలోగ్రఫీ పోటీ, మెటా సుడోకు, మెటా క్రాస్‌వర్డ్, ఫేజ్ డయాగ్రామ్ ఛాలెంజ్, పరిశ్రమల సమస్యల పరిష్కారం వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమ పరిశోధనా ప్రతిభను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను విశ్లేషించి పరిష్కార మార్గాలను సూచించే అవకాశాన్ని కూడా ఈ సదస్సు కల్పించింది. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మాజిస్టెక్--2026, మెటాలోన్ మల్టీవర్స్--2026 కార్యక్రమాలు విద్యార్థులకు పాఠ్యాంశాలకు మించిన సాంకేతిక అనుభవాన్ని అందించాయి. వివిధ విభాగాల విద్యార్థులు ఒకే వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం, కొత్త ఆలోచనలను పంచుకోవడం, పరస్పరం నేర్చుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభించింది. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణతో సాంకేతిక విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, సహకార అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో ఎంజీఐటీ తన నిబద్ధతను చాటుకుంది. భవిష్యత్తులోనూ విద్యార్థులకు ఇలాంటి వేదికలు కల్పించడం ద్వారా నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభించనుంది.

పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె. రాజశేఖర్ గౌడ్ ఎన్నిక



గండిపేట(క్రైమ్ మిర్రర్): ఉపాధ్యాయ ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తున్న కె. రాజశేఖర్ గౌడ్ పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆయన ప్రస్థానం ఉపాధ్యాయులకు, యువ నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల చూపుతున్న నిబద్ధత ఈ స్థాయికి చేరుకోవడానికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన కె. రాజశేఖర్ గౌడ్ నాయకత్వంలో పిఆర్‌టియుటిఎస్ సంఘం రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం కావాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన, విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఆయన మరింత చురుకుగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతల్లో కె. రాజశేఖర్ గౌడ్ మరిన్ని విజయాలు సాధించి ఉపాధ్యాయ సమాజానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

అవతార్ మెహర్‌బాబా 75వ వసంతోత్సవంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి

మణికొండలో ఘనంగా ఆధ్యాత్మిక వేడుకలు..

మెహర్‌బాబా బోధనలను స్మరించుకున్న భక్తులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ డివిజన్ పరిధిలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం నిర్వహించిన అవతార్ మెహర్‌బాబా 75వ వసంతోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ముఖ్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెహర్‌బాబా ఆధ్యాత్మిక బోధనలు, జీవిత విశేషాలను నిర్వాహకులు, భక్తులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అవతార్ మెహర్‌బాబా 1952లో ఈ ప్రాంతంలో ధ్యానం చేసి భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు అందించారని తెలిపారు. ఆయన కొంతకాలం ఈ ప్రాంతంలో నివసించిన నేపథ్యంలో ఈ ప్రదేశానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. మెహర్‌బాబా బోధించిన ఆధ్యాత్మిక విలువలు, ప్రేమ, సేవాభావం వంటి సందేశాలను భక్తులకు వివరించారు. మెహర్‌బాబా జీవిత విశేషాలను తెలుసుకునేందుకు, ఆయన ఆధ్యాత్మిక సందేశాలను స్మరించుకునేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేకంగా పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రావణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో దసరా ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు

సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (వెల్దండ): వెల్దండలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేద పండితుల సలహాలు, సూచనల మేరకు పండుగ తేదీలను ఖరారు చేశారు. మంగళవారం 20వ తేదీన దసరా, బుధవారం నాడు ఎదురుకోళ్లు, గురువారం నాడు సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ మూడు రోజుల పాటు గ్రామంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఆటపాటలు నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి గిరి, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కాటేదాన్ వాసవి ఆలయంలో వైభవంగా శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం

సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): కాటేదాన్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్తా పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా, పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా, సోమ అశోక్ గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, పోలిశెట్టి ఉపేందర్ గుప్తా, గంగోల నర్సింహా గుప్తా, నేలంటి నర్సింహా గుప్తా, మాడిశెట్టి రమేష్, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా, సంపత్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, గంగోల వెంకటేష్ గుప్తా, గుడిపల్లి రవీందర్ గుప్తా, వలకొండ విజయకుమార్ గుప్తా, యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూరు వెంకటేష్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మూడు రోజులు అమ్మవారికి ప్రత్యేక మైన పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఆలయ కమిటీ చైర్మన్ కర్రె భరత్ కుమార్ అధ్యక్షులు తుప్పల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ధ్వజస్తంభ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజైన శనివారం మండల కేంద్రంలోని గ్రామ ప్రథమ పౌరులు వార్వాల అంజిలయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు అమ్మవారి ఆలయం ముందర ధ్వజస్తంభాన్ని దాతగా సుంకిరెడ్డి ప్రకాష్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు చేసి కుటుంబ సభ్యులతో కలిసి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీమ్ రెడ్డి, మాజీ చైర్మన్ కనకం మొగులయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి, గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాములు, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సెల్మిళా ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, చాకలి రాములు, వాడు సభ్యులు శివని ఎల్లయ్య, చాకలి లక్ష్మయ్య, భవాని మాత మాలాదారులు నాగని బుచ్చయ్య, పోతగళ్ల గోపాల్, బైండ్ల రామచంద్రయ్య, ఘంటసాల పెంటయ్య, శ్రీనివాస్, పోచమ్మ మాలధార భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 18-10-2026
9

దసరా సెలవుల్లోనూ తరగతులా?

తవక్కల్ యాజమాన్యంపై వామపక్ష విద్యార్థి సంఘాల ఆగ్రహం

తరగతుల నిర్వహణను ప్రశ్నించగా దాడికి యత్నించారని నాయకుల ఆరోపణ

అంబేడ్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల నిరసన

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్

పరస్పర ఫిర్యాదులు.. విద్యార్థి నాయకులపై కేసు నమోదు





రామకృష్ణాపూర్, అక్టోబరు 17 (క్రైమ్ మిర్రర్): దసరా సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంపై పట్టణంలోని తవక్కల్ విద్యాసంస్థల యాజమాన్యం, వామపక్ష విద్యార్థి సంఘాల మధ్య వివాదం నెలకొంది. సెలవుల్లో తరగతులు నిర్వహించడాన్ని ప్రశ్నించిన తమపై పాఠశాల అధినేత అబ్దుల్ అజీజ్ దురుసుగా ప్రవర్తించి, దాడికి యత్నించారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ ఘటనను నిరసిస్తూ శనివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏఐఎస్‌బీ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

సెలవుల్లో తరగతుల నిర్వహణపై అభ్యంతరం

ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినప్పటికీ, ఈ నెల 16న తవక్కల్ విద్యాసంస్థల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడాన్ని ప్రశ్నించామని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. పండుగ సమయంలోనూ చదువుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచడం సరికాదన్నారు. నిబంధనల ఉల్లంఘనను ప్రశ్నించిన తమపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని, రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావిస్తూ బెదిరింపులకు పాల్పడిందని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే తమపై దాడికి యత్నించారని పేర్కొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్

తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దాగం శ్రీకాంత్‌తో పాటు పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో నినాదాలు చేశారని యాజమాన్యం ఫిర్యాదు

మరోవైపు ఈనెల 16న ఉదయం సుమారు 9:40 గంటలకు కొందరు పాఠశాలలోకి ప్రవేశించి నినాదాలు చేస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు అంతరాయం కలిగించారాని తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఐ.ఎస్ బీ కి చెందిన కనుకుంట్ల సన్నీ గౌడ్, దొబ్బేటి అరుణ్ తో పాటు మరికొందరు పాఠశాల ప్రాంగణంలో నినాదాలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యార్థి నాయకులపై కేసు

తరగతుల నిర్వహణను ప్రశ్నించినందుకు తమపై కూడా భౌతిక దాడికి యత్నించారని విద్యార్థి సంఘాల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఈ మేరకు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విద్యార్థి నాయకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు.



శాంతినగర్ కాలనీలో ఘనంగా దేవీ నవరాత్రి పూజలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్‌లోని శాంతినగర్ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజల్లో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్‌తో పాటు స్థానిక నాయకులు కె. నాగేష్, కె. మురళి, కె. రమేష్, కె. మహేష్, కె. శ్రీధర్, కె. ధనరాజ్, కె. శశిధర్, సుదర్శన్, కె. శ్రీశైలం, కె. అభి, పి. నరేశ్ కుమార్, సాయి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం



గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను వట్టినాగులపల్లి గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీలో వట్టినాగులపల్లి గ్రామ పెద్ద దుల్చన్ శిపాల్ సింగ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మైలారం ప్రదీప్ కుమార్, మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆదివారం నిర్వహించనున్న బతుకమ్మ పండుగ వేడుకలకు ఆహ్వానించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్థులందరూ కలిసికట్టుగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడాల అరుణ్ ముదిరాజ్, మంగలి యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.



శ్రీ అన్నపూర్ణేశ్వరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి


క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోశ్రీ అన్నపూర్ణేశ్వరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో చిలువేరు పాల అంజయ్య, వేసి రెడ్డి సంతోష్ రెడ్డి, చిలువేరు శీను, దూసరి వెంకటేష్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, ఉప్పల నాగరాజు, బానోత్ కిరణ్ నాయక్, వడ్డేపల్లి శివప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఉచిత కళ్ల అద్దాలు అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల సెప్టెంబర్ 27వ తారీకు రోజున సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసుకొని కళ్ళ అద్దాలు అవసరం ఉన్నవారికి ఉచితంగా కళ్ళ అద్దాలు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో శనివారం గ్రామపంచాయతీలో 95 మందికి కళ్ళ అద్దాలు రాగా అందుబాటులో ఉన్నటువంటి గ్రామ ప్రజలకు అందించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నారాయణపురం గ్రామ ప్రజల తరపు నుండి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ కు, ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బలుగూరి శివసాగర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, సిపిఐ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, వలిగొండ మాధవులు, కారోబర్ పున్నం యాదగిరి .గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా ఉప్పు నగేష్ బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, అక్టోబరు 17: మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఉప్పు నగేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎం. లక్ష్మయ్య నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రాధాన్యమిస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తానని, ఇసుక అక్రమ రవాణా, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడతానన్నారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినా, చట్టవిరుద్ధమైన ఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

మార్కెట్ కమిటీ కార్యాలయ భవన నిర్మాణం పనులను పరిశీలన

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి ఎంతో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనమును నిర్మించడం జరుగుతుందని దాని పనులు చురుకుగా సాగుతున్నాయని ఈ భవన పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోనికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. కుల్కచర్ల మండల రైతాంగాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే రాములు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శరన్నవరాత్రి మండపాన్ని సందర్శించిన ఏసీపీ సుధాకర్, సీఐ శ్రీనివాస్

గండిపేట(క్రైమ్ మిర్రర్): శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ సీతారామాంజనేయ స్వామి



దేవాలయ ప్రాంగణంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 18వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏసీపీ సుధాకర్, సీఐ శ్రీనివాస్‌లు నేడు ఉత్సవ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల నిర్వహణను పరిశీలించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 18వ ఏడాది నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

10 ఆదివారం 18-10-2026



ఐక్యతతోనే కమ్యూనిస్టుల బలోపేతం

ఎర్రజెండాలతోనే ప్రజలకు రక్ష

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు యువత: తమ్మినేని వీరభద్రం

ప్రజా ఉద్యమాల నిర్మాణమే అమరులకు నిజమైన నివాళి

కర్నాటి కృష్ణయ్య సంస్మరణ సభలో వామపక్ష నేతలు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: కమ్యూనిస్టులు ఐక్య కార్యాచరణతో ప్రజల ముందుకు వచ్చినప్పుడే ఉద్యమం బలోపేతం కావడంతో పాటు రాజకీయ అధికారం సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. విడివిడిగా పనిచేయడం వల్ల ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని, ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభ శనివారం నేలకొండపల్లిలోని స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించారు. సభకు ముందు సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. దండి సురేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశం ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, బూర్జువా పార్టీలు చేయలేని పనులను కమ్యూనిస్టులు చేయగలరన్న విశ్వాసం ప్రజల్లో పెరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల ఆర్టీసీ ఎన్నికల్లో కమ్యూనిస్టులు సాధించిన విజయమే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాలంటే ఐక్యత అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని, ప్రధాని మోదీ పాలన ప్రజల కోసం కాకుండా సంపన్నుల ప్రయోజనాల కోసమే సాగుతోందని విమర్శించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోని పరిస్థితుల్లో పోరాటమే మార్గమని తెలిపారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు యువత: తమ్మినేని

యువత కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు ఆలోచిస్తోందని, కమ్యూనిస్టులు లేవనెత్తిన డిమాండ్లు ప్రస్తుతం ప్రజల డిమాండ్లుగా మారుతున్నాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఎన్నికల కమిషనర్ రాజీనామా డిమాండ్‌తో పాటు, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను కూడా కమ్యూనిస్టులే ముందుగా లేవనెత్తారని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య మనుగడపై చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో యువత కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి చూపుతోందని తెలిపారు. దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టుల పోరాటాలతోనే సాధ్యమని అన్నారు.

కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర: పోటు రంగారావు: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో పాటు ఆనాటి ఆంధ్ర మహాసభ ఉద్యమాల్లోనూ కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర పోషించారని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. సాయుధ పోరాటంలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు ఉన్నాయని, నిజాం పాలనను అంతం చేసేందుకు ఎందరో యోధులు అపార త్యాగాలు చేశారని పేర్కొన్నారు. అలాంటి పోరాట యోధుల్లో కర్నాటి కృష్ణయ్య ఒకరని కొనియాడారు. నాటి ప్రజా ఉద్యమాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య, సీపీఐ జిల్లా నాయకుడు కనకబండి సీతారాములు, సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, కేవీ రెడ్డి, పగిడికత్తుల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా అవార్డు అందుకున్న షాబాద్ రామ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:2026 సంవత్సరం బతుకమ్మ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సినిమా ఇండస్ట్రీ ఫిలిం డైరెక్టర్ దిల్ రాజ్ చేతుల మీదుగా కుల్కచర్ల మండల ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన షాబాద్ రాము మొదటి బహుమతిగా అవార్డును మూడు లక్షల చెక్కును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న షాబాద్ రామును కుటుంబ సభ్యులు గ్రామంలోని ప్రతి ఒక్కరు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. చిన్నతనంలోనే ఫిల్మ్ మేకరుగా చిన్న చిన్న స్టోరీలు చేసుకుంటూ శిల్ప కళా వేదికలో అవార్డు తీసుకోవడం ఎంతో శుభసూచకమైన విషయమని ఇంకా రాము ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎదగాలని భవిష్యత్తులో మరెన్నో అవకాశాలు పొందాలని పలువురు ప్రశంసలు కురిపించారు. ఒక పల్లెటూరులో పుట్టి ఒక పిల్మ్ మేకరుగా ఎదగడం అంటే దాని వెంబడి ఎంతో కఠోరమైన శ్రమ ఉందని ఎవరైనా శ్రమ పడితేనే ఉన్నత స్థానానికి ఎదుగుతారని, అందుకే చిన్నప్పటి నుంచి షాబాద్ రాము కష్టపడి ఈ అవార్డు తీసుకున్నారని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.



శ్రీ శివగంగ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ ...!

రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

మహేశ్వరం నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం, రాష్ట్ర సుభిక్షం కోసం అమ్మవారికి మొక్కులు

సబితా ఇంద్రారెడ్డి కివేద పండితుల ఘన స్వాగతం

మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ, పురాతన ఆలయమైన శ్రీ శివగంగ రాజరాజేశ్వరి, రాజరాజేశ్వర దేవస్థానం శుక్రవారం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఉదయం ఆలయానికి చేరుకున్న సబితా ఇంద్రారెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఆమెకు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. స్వామివారికి రుద్రాభిషేకం, చేయడం అమ్మవారికి కుంకుమార్చన అనంతరం ఆలయ గర్భగుడిలో స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అమ్మవారైన శ్రీ రాజరాజేశ్వరి దేవికి కుంకుమార్చన, ప్రత్యేక పూల అలంకరణ, మంగళహారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు గంటపాటు జరిగిన ఈ పూజా కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి భక్తిభావంతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.





పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ప్రజలందరూ బాగుండాలి --- సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, శివగంగ ఆలయం మహేశ్వరం నియోజకవర్గానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రమని, ఇక్కడ కొలువైన రాజరాజేశ్వరి అమ్మవారు ఎంతో మహిమాన్వితమైన దేవత అని కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తుల నామస్మరణతో, మంగళ వాయిద్యాలతో మార్మోగిపోయింది. ఈ పూజా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

భారీ బతుకమ్మల తో ప్రత్యేక ఆకర్షణ.. మహిళా ఉద్యోగుల కోలాటాలు, నృత్యాలతో సందడిగా మారిన యూనియన్ కార్యాలయం

వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు.. సంప్రదాయబద్ధంగా ప్రత్యేక నైవేద్యాలు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీకగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనియన్ కార్యాలయంలో ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు నిర్వహించారు. ముందుగా పసుపు, కుంకుమ, వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, దీపారాధన చేశారు. వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. మహిళా ఉద్యోగులు తమ ఇళ్లలో సంప్రదాయబద్ధంగా పేర్చిన బతుకమ్మలను యూనియన్ కార్యాలయానికి తీసుకొచ్చి కొలువుదీర్చారు. పూలతో అందంగా పేర్చిన భారీ బతుకమ్మలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, నృత్యాలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా సంబురాల్లో పాల్గొన్నారు. జానపద గీతాలు, పూల పరిమళాలు, ఆటపాటలతో యూనియన్ కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కోలాహలంగా సాగింది. వెజిటేబుల్ మార్కెట్ మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. వేడుకల ప్రారంభ సమయంలో ప్రకృతి దీవెనన్నట్లుగా చిరుజల్లులు పులకరింపజేశాయి. వేడుకలకు హాజరైన వారికి నిర్వాహకులు అల్పాహార ఏర్పాట్లు చేశారు.

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో అనుబంధానికి ప్రతీక: గుంటుపల్లి శ్రీనివాసరావు

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, ప్రకృతితో మనకున్న విడదీయలేని అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ మన ప్రాంత ప్రత్యేకతను, పల్లె జీవన వైభవాన్ని, పూలతో ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని అన్నారు. పూలను పూజిస్తూ గౌరీదేవిని ఆరాధించడం ద్వారా ప్రకృతి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేయడమే కాకుండా, కుటుంబాల్లో సుఖసంతోషాలు, సమాజంలో ఐక్యత, ప్రజల జీవితాల్లో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని మహిళలు ఆకాంక్షిస్తారని తెలిపారు. ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తెలంగాణ సంప్రదాయాల్లో విశిష్టమైన భాగమని, ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమ, పుష్పాలతో గౌరీదేవిని పూజించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలకు నిదర్శనమని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో నిరంతరం బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు ఇలాంటి పండుగల ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సహోద్యోగులతో ఆత్మీయంగా గడపడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారిక బతుకమ్మ సంబురాల్లో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించడంతో పాటు మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని అన్నారు. మహిళా ఉద్యోగుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టడంలో యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మన పండుగల విశిష్టతను యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, పాడిపంటల సమృద్ధిని తీసుకురావాలని, మహిళలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



ఉద్యోగుల ఐక్యతకు సాంస్కృతిక వేడుకలు దోహదం: కొణిదెన శ్రీనివాస్

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాల పట్ల ఉన్న మమకారాన్ని చాటడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారిలో సోదరభావం, ఆత్మీయతను పెంపొందించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా నాయకులు, ఉద్యోగులు, మహిళా విభాగం సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహసంబంధాలను బలోపేతం చేస్తాయని అన్నారు.మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపిన బతుకమ్మ: జి.మృదులటీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం కన్వీనర్ జి.మృదుల మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహించే మహిళలకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులంతా ఐక్యతతో ముందుకు సాగుతూ ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు సహకరించిన యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఉత్సాహపరితంగా కార్యక్రమం నిర్వహించబడింది

ఈ కార్యక్రమంలో టీజీవోస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, అసోసియేట్ అధ్యక్షుడు కొమరగిరి దుర్గాప్రసాద్, శేషు ప్రసాద్, టీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, పెద్దినేని రాధాకృష్ణ, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, డ్రైవర్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటరమణ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, మహిళా ఉద్యోగ ప్రతినిధులు లలిత కుమారి, రాధికా రెడ్డి, ఎన్. విజయ, కోమలి, సుబ్బమ్మ, టీఎన్జీవోస్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు, మెట్టు వీరయ్య, ప్రసాద్, విజయ్, సైదులు,ఏ.సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రవి, అంజమ్మ, నరేందర్, రమేష్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం.. వైద్య శిబిరం నిర్వహణలో సర్పంచ్, ఉపసర్పంచ్ చొరవ

రామదుద్యాల గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మాడుగుల మండలం రామదుద్యాల గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్, ఉపసర్పంచ్ పురుషోత్తం రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వీరి సమక్షంలో గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి నాయక్, ఉపసర్పంచ్ పురుషోత్తం రెడ్డి ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధితో పాటు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉంటామని వారు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సర్పంచ్ తిరుపతి నాయక్, ఉపసర్పంచ్ పురుషోత్తం రెడ్డి చొరవ చూపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.